# E - 1

## DISTRICT COMMON EXAMINATION BOARD - E.G.D. KAKINADA

## REVISION TEST - I - 2018 - 2019

### First Language - TELUGU

**Class : X ]** **(Max. Marks : 20)** **[ Time : 1 Hr.**

---

**పాఠ్యాంశాలు : 1 నుండి 6 వరకు**

## I. అవగాహన - ప్రతిస్పందన : (6మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **2**

అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె ? వి
త్తనమే నిల్చునె ? ము న్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

**(లేదా)**

కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ
డురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపఁదీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించుని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వడు సుధాధారానుకారోక్తులన్

**2. ఈ క్రింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావాన్ని రాయండి.** **2**

దెసలను కొమ్మ ................................ సముత్సుకాకృతిన్.

**(లేదా)**

జాతుల్సెప్పుట, ............................................... శ్రీకాళహస్తీశ్వరా !

**3. ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

అర్థములు నిత్యములుగావు. యౌవనము ఝరీవేగతుల్యము. జీవనము బుద్బుదప్రాయము. కాబట్టి బుద్ధిమంతుడు సత్వరముగా ధర్మము సమాచరింపవలెను. సమాచరింపనివాడు పశ్చాత్తాపము బొంది శోకాగ్ని సంతప్తుడగును. నీవతి సంచయము చేసితివి. దాని దోషమిది. కాబట్టి యతి సంచయేచ్ఛతగదు. ఒరులకిచ్చి తాను భుజించినదే తనసొత్తు. పరుల కీక తాను గుడువక కూడ ఁబెట్టిన ద్రవ్యము చచ్చిన తఱి వెంటరాఁబోదు.

**[ Turn Over**

ప్రశ్నలు : **4 x ½ = 2**

4. బుద్ధిమంతుడు సత్వరంగా ఏమి ఆచరించాలి ?
5. 'సంచయము' అనగా అర్థమేమి ?
6. పై గద్యభాగ పాఠ్యాంశ రచయిత ఎవరు ?
7. పైపేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి ?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత - (10 మార్కులు)**

**ఎ. ఈ క్రింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి. 2 x 2 = 4**

8. ఆచార్య నాగార్జునుని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.
9. "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని సమర్థిస్తూ రాయండి.

**బి. ఈ క్రింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 8 లేక 10 వాక్యాల్లో జవాబు రాయండి. 2 x 3 = 6**

10. వెన్నెలను వర్ణించడానికి కవి ఏ యే అంశాలనెన్నుకున్నాడో వివరించండి ?

**(లేదా)**

నైతిక విలువలంటే ఏమిటి ? నీవు గమనించిన విలువల్ని పేర్కొనండి.

11. అమరావతి గొప్పతనాన్ని విశ్లేషించండి.

**(లేదా)**

"వివేకహీనుడైన ప్రభువును సేవించుటకంటె వనవాసముత్తమం" దీని ఔచిత్యాన్ని తెల్పండి ?

**III. భాషాంశాలు (పదజాలం మరియు వ్యాకరణాంశాలు) 4మార్కులు**

**క్రింది వాక్యాలలో గీతగీసిన పదానికి సరియైన సమాధానాన్ని బ్రాకెట్లో గుర్తించండి. 8 x ½ = 4**

12. <u>భోంసలేశుడు</u> స్త్రీలను మాతృమూర్తులుగా భావిస్తాడు. [ ]
(గీతగీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.)
అ) పరమేశ్వరుడు ఆ) బ్రహ్మ
ఇ) శివాజీ ఈ) విష్ణువు

[ Contd...3rd

13. వనిత సందేహాలతో సతమతమవుతూ ఉంటుంది.
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి) [ ]
అ) సంశయం- అనుమానం ఆ) శంక - అనుమానం
ఇ) సంశయం - సంచయం ఈ) అనుమానం - అనురాగం

14. వర్షం వచ్చింది. చల్లని గాలులు వీస్తున్నాయి. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి) [ ]
అ) సమయం - మరణం ఆ) బ్రతుకు - ప్రపంచం
ఇ) వాన - సంవత్సరం ఈ) జన్మించు - పుట్టు

15. దేహాన్ని ధరించినవాడు - (అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించండి) [ ]
అ) బ్రహ్మ ఆ) దేవేంద్రుడు ఇ) ధీరుడు ఈ) దేహి

16. మనిషికి గరువము పనికిరాదు ________
(గీత గీసిన పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించండి) [ ]
అ) గర్వము ఆ) జతనం
ఇ) గౌరవం ఈ) గాండీవం

17. రాజు తల్లిదండ్రులన్న మాటలకు మనస్తాపం చెందాడు -
(గీత గీసిన పదానికి సంధిని గుర్తించండి.) [ ]
అ) అనునాసిక సంధి ఆ) వృద్ధిసంధి
ఇ) విసర్గసంధి ఈ) త్రిక సంధి

18. పల్లెటూళ్ళు ప్రశాంతజీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు ________
(గీత గీసిన పదానికి విగ్రహవాక్యాన్ని గుర్తించండి) [ ]
అ) ప్రశాంతమైన జీవితం ఆ) ప్రశాంతం కొరకు జీవితం
ఇ) ప్రశాంతం వలన జీవితం ఈ) ప్రశాంతం నందు జీవితం

19. 1, 3 పాదాల్లో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు, 2,4 పాదాల్లో ఐదు సూర్యగణాలు గల పద్యమేదో గుర్తించండి. [ ]
అ) సీసం ఆ) కందం
ఇ) శార్దూలం ఈ) ఆటవెలది